నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
14 నవంబర్
2023
పేజీలు 8


# గుంటూరు పల్నాడు



సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గంగిరెడ్డి



## క్రికెట్ బెట్టింగ్ మాటున..
# జీవితాలు బలి..!!

- బెట్టింగ్‌లో 40 లక్షలు అప్పుచేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గంగిరెడ్డి
- తీర్చలేక తనువు చాలించిన సాఫ్ట్వేర్ ఉద్యోగి
- చిద్రమౌతున్న అనేక కుటుంబాలు
- జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్న బెట్టింగులు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అతి తక్కువ సమయం లో ఎక్కవ డబ్బులు సంపాదించాలి అనే అత్యాశ ఉన్న వారి అందరికీ బెట్టింగ్ లేదా మట్కా అనే రెండు ఆటలు కూడా వరాలు లాంటివి. సాధించాలనే కోరిక ఎలా ఉన్నా .. వాటిలో లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న వారు గతం లో అనేక మంది ఉన్నారు. ఆశ వరల్డ్ కప్ ప్రారంభమైన దగ్గరనుంచి చిన్న చిన్న ఉద్యోగుల దగ్గర నుండి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ఇదే పని మీద ఉన్నారు. ఇలా బెట్టింగ్లు పెట్టి సుమారు 40 లక్షల రూపాయలు అప్పు చేసి అప్పు తీర్చలేక రొంపిచర్ల మండలానికి చెందిన గంగిరెడ్డి (34) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి ఉన్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగి కాకుండా వెలుగులోకి రాని అనేకమంది మిగతా 3వ పేజీలో

పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిశల

# ప్రాజెక్టు జగన్‌తో సాకారం

## సీఎం సభ, హెలిప్యాడ్‌ను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డితో కలసి పరిశీలించిన మంత్రి అంబటి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్**

పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిసెల ప్రాజెక్టు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సకారం కానుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయనున్న నేపథ్యంలో సోమవారం మంత్రి అంబటి రాంబాబు, ఎం.పి. శ్రీక్రిష్ణదేవరాయులు, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణా రెడ్డిలతో కలిసి హెలిపాడ్, సభాస్థలిని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఇంత అధునాతన టెక్నాలజీతో వరిక పూడిసెల ఏర్పాటు చేసి , ఫస్ట్ పేజ్ క్రింద రూ. 340 కోట్ల మిగతా 3వ పేజీలో



ఈ ఏడాది సేద్యం గాలిలో దీపంలా మారింది. వర్షాలు లేక కాల్వలో సకాలంలో నీరు పారక రైతులు పొగిలి పొగిలి దుఃఖిస్తున్నారు. దీంతో సాగు భారమై ఖర్చులు తడిసి మోపెడై అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామనే ఆవేదనలో ఉన్నారు. వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయడంలో విఫలం కావడంతో ఈ పరిస్థితులు దాపురించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి దృశ్యాలు గోచరిస్తున్నాయి. కుంటలు, నేల బావులు, వాగులకు వందలాది మీటర్ల వాటర్ ట్యూబులు వేసుకొని నీరు రప్పించుకుని చేతికి వచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. పొలాల్లో ఎక్కడైనా పంట మొక్కలు ఎండిపోతే వాటిని తొలగిస్తున్నారు. నాగార్జునసాగర్ కాలువలకు కూడా ఏడాది సాగునీరు అందడం గగనమైంది. దీనికి కారణం ఈ ఏడాది తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొనటమే. దీనివల్ల సాగులో ఖర్చులు గణనీయంగా పెరిగి అన్నదాత అప్పుల పాలవుతున్నాడు.....

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

## ఆశలు ఎండమావే..
# ఆదుకునేది నేలబావే

- రూ. లక్షలు వెచ్చించి బావుల తవ్వకం
- పంటలను కాపాడుకోవడానికి భగీరథ ప్రయత్నం
- నేలబావులతో పంటకు నీరు
- గాలిలో దీపంలా మారిన సేద్యం





ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో జిల్లా వ్యాప్తంగా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చచ్చిపోతున్నా పంట పొలాలను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. సరైన వర్షాలు లేకపోవడంతో ఈ ఏడాది ఈ దుస్థితి దాపురించింది. ఇదిలా ఉండగా వర్షాభావ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ నివేదికల్ని పెడచెవిన పెట్టిన వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల సాగుకు సరైన సమయంలో సలహాలు ఇవ్వడంలోనూ విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరు తో పాటు బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు రూ.లక్షలు వెచ్చించి బావుల తవ్వకుంటున్నట్లు తెలుస్తోంది.పంటను కాపాడుకోవడానికి భగీరథ యత్నం చేస్తున్నారు. దాహం వేసినప్పుడు బావి తవ్వడం కాదు.. ముందు జాగ్రత్త ఉండాలి.. ఇది పెద్దలు చెప్పేమాట. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం ఆ ఆలోచన లేదు. వాతావరణ శాఖ మిగతా 3వ పేజీలో

## వెళాంఖిణిలోని మరియమాతను దర్శించుకున్న నాయకులు



సత్తనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పెండెం.బాబురావు ఆధ్వర్యంలో "తమిళనాడు రాష్ట్రం, నాగపట్నం జిల్లా లోని వెళాంఖిణి లోని మరియమాతను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీలో రానున్న ఎన్నికల్లో వై.యస్ జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని, సత్తెన పల్లి నియోజకవర్గం నుండి అంబటి.రాంబాబు, పెదకూరపాడు నియోజకవర్గం నుండి నంబూరి. శంకరరావు, నరసరావుపేట పార్లమెంటుకు శ్రీకృష్ణదే వరాయలు మరలా పదవులను చేపట్టాలని వెళాంఖిణి లోని మరియమాతను ప్రార్థించడం జరిగిందని బాబురావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సంక్షేమ సమితి నాయకులు బాలయ్య, పిల్లి.రాజు, జడా.ప్రసాద్, ప్రకాష్, కామేశ్వరరావు, జమ్మి.సాల్మన్, రామారావు, పైర్ధా.మాణిక్యం, కాచుమాల, ప్రేమయ్య, జూపల్లి.పాల్, జెర్రిపోతుల.రమేష్, కాటుమాల.రాజు పాల్గొన్నారు.

## ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ



సత్తనపల్లి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం సుందరయ్య కాలనీ లో ఆఫ్ట్ చిల్డ్రన్ హోం సంస్థ అధ్వర్యంలో యు. కె.టీమ్ వారు 15 మంది పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషను లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యు. కె.టీమ్ వారు మా ట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్లు ఉపయోగిం చుకొని స్వయం శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆఫ్ట్ సంస్థ నిర్వా

## టిడిపి పథకాలను పరిశీలించిన నెల్లూరి సదాశివరావు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా టీడీపీ సూపర్ సిక్స్ పథకాల అమలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు అమలవుతున్న తీరును ఆ పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరీముల్లా, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ సోమవారం పరిశీలించారు. నాదెండ్ల మండలం సాతులూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లపై వివరములు తెలుసుకొని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఐటీడీపీ మండల శాఖ అధ్యక్షులు అనిల్, తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ముం దుకు వచ్చిన తెలుగు యువత, యూనిట్ ఇంఛార్జి నడింపల్లి వెంకటేశ్వర్లు పరిధి లోని బూత్ లలో ప్రజ లకు పథకాల గురించి తెలియజేసారు. సాతులూరు గ్రామంలో 2 టీమ్ లతో 20 మంది స్వచ్ఛందంగా రిజి స్ట్రేషన్ లు చేయటకు ముందుకు వచ్చినట్టు నాయకు లు తెలిపారు. గత నాలుగు రోజులుగా సుమారు 700 కుటుంబలు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగిందని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని వారు వివరించారు.

### వరికపూడి శెల ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంకుస్థాపన వద్దు

# పనులు ప్రారంభించాలి...!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు ప్రజల చిరకాల స్వప్నమైన వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్టు నాలుగు దశాబ్దాలుగా నాయకులు శంకుస్థాపనలతో కాలం వెల్లదీస్తున్నారని, శంకుస్థాపన వద్దు... ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం పాత్రికేయులతో మాట్లాడారు. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 1996 మార్చి 5 న శిరిగిరిపాడులో శంకుస్థాపన చేశారన్నారు. 2008 జూన్ 6 న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద శంకుస్థాపన చేశారని, ఆయన మరణంతో ప్రాజెక్టు అటకెక్కిందన్నారు. 2019 ఫిబ్రవరి 6వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో నెంబర్104 ద్వారా వెల్దుర్తి మండలంలో 24,900 ఎకరాలకు నీరు అందించడానికి రూ.340 కోట్లు కేటాయించి, ప్రాజెక్టు పనులకు అనుమతించారని వివరించారు. అయితే రెండు నెలల్లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారిపోవటంతో పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు పర్యావరణ అనుమతులు వచ్చాయని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల15న శంకుస్థాపన చేసేందుకు పల్నాడు రానున్నారని ఆయన పేర్కొన్నారు. రూ.1250 కోట్లు ఖర్చు అవుతుందని అంచనతో జీవో నెంబర్ 177 ద్వారా రూ.3.97 కోట్లు మంజూరు చేశామని, నీటి పారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు చెబుతున్నారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు కేవలం నాలుగు నెలలు మాత్రమే సమయం ఉందని ఈ సమయంలోనే పనులు ప్రారంభిస్తారా..!? గతంలో లాగే శంకుస్థాపనకే పరిమితం చేస్తారా..!? అని పల్నాడు వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 100 గ్రామాలకు పైగా తాగునీరు అందుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి, దుర్గి మండలాలు, వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో పుల్లల చెరువు పూర్తిగా లబ్ధి పొందుతాయని ఆయన చెప్పారు. పల్నాడు ప్రాంతాల అభివృద్ధి దోహదపడే ఈ ప్రాజెక్టును శంకుస్థాపనతో కాలయాపన చేయకుండా పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

## ప్రమిదల్లో దీపకాంతులు.. ఇంటింటా దీపావళి శోభ



రెంటచింతల, మేజర్‌న్యూస్: భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే పండుగ, జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళియైన దీపావళి పర్వదినాన్ని. రెంటచింతల మండల వ్యాప్తంగా ఆదివారం ఆబాల గోపాలం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఉదయాన్నే తైలాభ్యంగన స్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించారు. ఇంటిలో చేసుకున్న పిండి వంటలను శ్రీ లక్ష్మీదేవికి నైవేద్యంగా పెట్టి దీపారాధనలు చేశారు. ఇళ్ళ ముందు ప్రమిదల్లో దీపాలు వెలిగించి, బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఆలయాలను దీప తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.టపాసుల మోతతో పల్లెలు దద్దరిల్లాయి. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, బాణసంచా చప్పుళ్ళు దివ్య దీపావళికి సోయగాలు కాగా అష్టైశ్వర్యాల ప్రాప్తికై ప్రదోష సమయంలో లక్ష్మీదేవి పూజలు చేశారు. దీపావళి రోజున లక్ష్మీ పూజ చేస్తే తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్మకం అన్నారు.

## గ్యార్మీ ఉత్సవానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణములో ఆదివారం రాత్రి జరిగిన గ్యార్మీ పండుగ కార్యక్రమలలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొన్నారు. సుభాని నగర్ లో సోమవారం రాత్రి జరిగిన గ్యార్మీ పండుగ ఉత్సవానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా 10 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఆహ్వానించిన సుభాని నగర్ స్థానిక జాన్ సైదా కు స్వాగతం పలికి దృశ్యాలు వాళ్ళతో సత్కరించి ఆహ్వానించారు.ఈ సందర్బంగా జాన్ సైదా మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ వుడత భక్తిగా ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఫౌండేషన్ అన్ని పండుగలకు ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు , మానుకొండ శేషి రెడ్డి, రఫీ, జిలాని, మస్తాన్, పోతవరం గ్రామ సర్పంచ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి లో... ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ..!!



- 56 గ్రాముల బంగారం, ఒకటిన్నర కేజీల వెండి
- వస్తువులు, నలభై వేల నగదు చోరీ..!
- పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు..!

సత్తనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెన పల్లి పట్టణం, వావిలాల నగర్ లో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ జరిగింది. ఉపాధ్యాయుడు లక్ష్మానాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం దీపావళి సెలవులకు లక్ష్మనాయక్ కుటుంబ సభ్యులు..విజయవాడ వెళ్ళారు. ఎవరు లేని సమయం చూసి తాళాలు పగలగొట్టి చోరికి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు..లాకర్ లో వున్నా 56 గ్రాముల బంగారం, ఒకటిన్నర కేజీల వెండి వస్తువులు, నలభై వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు లక్ష్మణ్ నాయక్ విలేకరులు తెలిపారు. ఈ చోరీపై బాధితుడు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ ప్రభాకర్ రావు తన సిబ్బందితో ఘటన స్థలాన్ని సందర్శించి, వివరాలు సేకరించారు. సోమవారం సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం చేరుకొని ఆరా తీయడం ప్రారంభించాయి. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రభాకర్ రావు తెలిపారు.

## రావు సుబ్రమణ్యంకు, ప్రత్తిపాటి శుభాకాంక్షలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నవతరంపార్టీ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పుట్టిన రోజు సందర్భంగా మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ చెవుల కృష్ణ అంజనేయులు, నవతరంపార్టీ నేతలు, పలు పార్టీల నేతలు, మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్బంగా రావు సుబ్రమణ్యం మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికార పార్టీ అక్రమాలను, అవినీతిని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అమరేశ్వర స్వామి కార్తీక మాస పూజల పోస్టర్ ఆవిష్కరణ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

### - ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ఆపదలో వున్నవారికి ఆపన్న హస్తం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ అందరికి ఉపయోగ పడుతుందని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన వసంత శ్రీదేవి భర్త శ్రీనివాసరావు కి రూ. 1,30,000, అమరావతి మండలం నరుకుళ్లపాడు గ్రామానికి చెందిన పలకలూరి సుజాత కి 60 వేల రూపాయలు చెక్కులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చన్నారు. పేదలకు సాయం చేసేందుకే సీఎంఆర్‌ఎఫ్ ఉందని.. ఎన్నో జీవితాలను నిలబెట్టిందన్నారు.

# పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిశల ప్రాజెక్టు జగన్‌తో సాకారం

(మొదటి పేజీ తరువాయి)

వ్యయంతో పనులు ప్రారంభానికి ముఖ్యమంత్రి ఈ నెల 15న శంఖుస్థాపన చేయనున్నట్లు వివరించారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నాగార్జునసాగర్ నిర్మాణం సమయంలో ఆలోచన చేసిన పథకమన్నారు. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంత గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించేందుకు



నిపుణులు సూచించిన పథకమే పరికపూడిసేల ప్రాజెక్ట్ అని వివరించారు. అనేక కారణాల వలన ఈ పథకానికి పలు మార్లు శంఖుస్థాపన జరిగినా పనులు ప్రారంభం కాలేదన్నారు. గతంలో జరిగిన శంఖుస్థావనలకు ఇప్పుడు జరిగే శంఖుస్థాపనలకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. గత ప్రభుత్వాలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు శంఖుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్ట్ కు అవసరమైన అటవీశాఖ అనుమతులను సాధించి శంఖుస్థాపన చేయటం జరుగుతుందన్నారు. ఈ పథకం పైపు లైను నిర్మాణం చాలా దూరం అటవీ ప్రాంతమైన అభయరణ్యంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. టైగర్ రిజర్వ్ ఫారెస్టు అయిన ఈ అభయారణ్యంలో పనులు చేసేందుకు అనుమతులు సాధించటం అంత చిన్న విషయం కాదన్నారు. దాని కోసం కోంత భూమిని అటవీశాఖకు అప్పగించి ఈ అనుమతులు పొందటం జరిగిందన్నారు. రెండు దశలలో ఈ పథకాన్ని పూర్తి చేయాలని అంచానాలు వేయటం జరిగిందన్నారు. తొలి దశలో రూ.340 కోట్లతో 25వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు పూర్తి చేయాలని, రెండవ దశలో లక్ష ఎకరాలకు రూ 3,400 కోట్లతో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పథకం పూర్తిగా పైపు లైను ద్వారానే నీటి సరఫరా జరుగుతుందన్నారు. పొలాలకు సమీపంగా వచ్చిన పైపు లైన్లు ద్వారానే రైతులకు నీరు అందుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కోండారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఏపీ

**- మంత్రి మేరుగు నాగార్జున**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అటు ప్రగతి పనులను కూడా ప్రణాళికా బద్ధంగా చేపట్టి పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున వెల్లడించారు. అందుకే దేశంలోనే అభివృద్ధికి ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లు ఆయన చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందిన గుంటూరు నగరమే దీనికి ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ఉదహరించారు. గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని 39వ డివిజన్, ఉద్యోగనగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ మెయిన్ రోడ్డు, సైడ్ డ్రైన్లను మంత్రి మేరుగు నాగార్జున, ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మద్దాళిగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఆర్థిక ఇబ్బందులు వెంటాడినా.. కరోనా మహమ్మారి కలవరపరిచినా.. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మొదటి నుంచి కూడా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎక్కడా రాజీ పడలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో గుంటూరు నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. దశలవారీగా అభివృద్ధి చేసి గుంటూరు దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో అన్ని డివిజన్లలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 30 సంవత్సరాల పాటు వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగడం తథ్యమని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, గుంటూరు నగరాభివృద్ధిపై గత ప్రభుత్వం పూర్తిగా అశ్రద్ధ చేసినట్లు ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి గుంటూరు నగరం పూర్తి అధ్వాన్నంగా ఉన్నట్లు విమర్శించారు. ఒక్క రోడ్డు కూడా సరిగా లేక అత్యంత దయనీయంగా మారిందన్నారు. అటువంటి దుస్థితి నుంచి దశల వారీగా గుంటూరును ప్రగతి బాట పట్టించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాజీ లేకుండా ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించే అర్హత తెలుగుదేశం నేతలకు లేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహం, నియోజకవర్గ ప్రజలు, నేతల సహకారం, అధికారుల సమన్వయంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ప్రగతి పథంలో పరుగులు పెడుతున్నట్లు ఎమ్మెల్యే గిరి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ జుమ్మాబీ మార్కెట్ బాబు, గుంటూరు - 4 క్లస్టర్ అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్, గుంటూరు - 2 క్లస్టర్ అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి, స్థానిక పార్టీ నేతలు షఫి, మున్నా, ఏవీఎల్ మధు, పిల్లుట్ల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు ఎండమావే.. ఆదుకునేది నేలబావే

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు అంచనాలు, జలాశయాల్లో నీటి నిల్వలు, పంటల సాగుపై ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడం రైతులకు శాపంగా మారింది. ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోకుండా రైతులను గాలికి వదిలేసింది. పంటలను ఎలాగోలా కాపాడుకోవాలన్న తపన రైతుల్ని ఇప్పటికిప్పుడు బావులు తవ్వేలా చేస్తోంది. సాగర్ జలాలు రానివేళ పంటలు కాపాడుకునేందుకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రైతులు హడావుడిగా అనేక ప్రాంతాల్లో నేలబావులు తవ్వుతున్నారు. వర్షాలు లేకపోవడం, కృష్ణానదిలో వరద లేకపోవడంతో పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో సాగు నీటి ఎద్దడి తీవ్రమైంది. పంటలు ఎండిపోతున్న వేళ రైతులు వాటిని కాపాడుకోవడానికి భగీరథ యత్నమే చేస్తున్నారు. బోరుబావులు అందుబాటులో ఉన్నచోట కిలోమీటర్ల మేర ట్యూబులు వేసి పొలాలకు రక్షక తడులు అందిస్తున్నారు. బోరుబావి లేని రైతులు భూగర్భ జలాలు లభిస్తాయన్న ఉద్దేశంతో నేలబావులు తవ్వుతున్నారు. పొలంలోనే ఒకవైపు 30 నుంచి 40అడుగులు పొక్లెయిన్‌తో తవ్వించి నీటి ఊట కోసం వెతుకుతున్నారు. నేలబావిలో వచ్చిన ఊటను మోటార్లు, ఆయిల్ ఇంజిన్ల ద్వారా పొలాలకు అందిస్తున్నారు. ఇవి కూడా అందుబాటులో లేనిచోట సుదూర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకొచ్చి పంటలు కాపాడుకుంటున్నారు. ఏదైనా ఒక్క తడి ఇవ్వాలంటే ఎకరాకు రూ.వేలల్లో సొమ్ము వెచ్చించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భజలం అందుబాటులో ఉన్న చోట నేలబావులతో పంటకు నీరు పెట్టుకుంటున్నారు. గుంటూరు జిల్లాలోని మేడికొండూరు, ఫిరంగిపురం మండలాలతో పాటు పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి, పెదకూరపాడు తదితర ప్రాంతాల్లో చాలాచోట్ల పొలాల్లో ఇప్పుడు నేలబావులు కనిపిస్తున్నాయి. గతంలో పూడ్చివేసిన బావులు సైతం మళ్లీ తవ్వుతున్నారు. కొత్తగా తవ్వేవారి సంఖ్య గత పది రోజుల్లోనే బాగా పెరిగింది. బోరుబావుల వ్యవస్థ వచ్చిన తర్వాత నేలబావులు తవ్వించేవారు తగ్గిపోయారు. ఇప్పుడు ప్రభుత్వం సాగు నీరు అందించలేని పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రధానంగా మిర్చి సాగు చేసిన రైతులు బావులు తవ్వే పనిలో నిమగ్నమయ్యారు. సుమారు 30 నుంచి 40 అడుగుల లోతు వరకు తవ్వితే ఊట వస్తోంది. బావిలోకి ఊటరాగానే ఆ నీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. నేల బావి స్వభావాన్ని బట్టి వారం నుంచి 10 రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. అడపాదడపా వర్షాలు పడితే భూగర్భ జలాలు పెరిగి బావిలో నీటి ఊట ఉంటుంది. ఎలాగోలా పంటను కాపాడుకోవచ్చనే ఉద్దేశంతో బావులు తవ్విస్తున్నామని రైతులు చెబుతున్నారు. బావిలో నీరు ఎక్కువగా వస్తే ఇతర రైతులకు కూడా సరఫరా చేస్తున్నారు. ఒక బావి తవ్వడానికి రూ.లక్ష వరకు ఖర్చవుతోంది.

**వాగుల్లో బావులు**

పొలాలకు సమీపంలో ఉన్న వాగులు, వంకలు, కుంటల్లో అయితే ఊట బాగా ఉంటుందని అక్కడ బావులు తవ్విస్తున్నారు. కొద్దిపాటి నీరు వచ్చినా పొదుపుగా వాడుకుని పంటను కాపాడుకోవచ్చన్న ఆశతో సొమ్ము వెచ్చించడానికి వెనుకాడడం లేదు. పంటను మధ్యలో వదిలేయడానికి మనసొప్పక అప్పులు చేసి తిప్పలు పడుతున్నారు. సొంత రైతులతో పాటు కౌలు రైతులు కూడా బావులు తవ్విస్తుండడం గమనార్హం. వచ్చే ఏడాది కూడా పొలాన్ని తమకే ఇవ్వాలని రైతులతో ఒప్పందాలు చేసుకుని కౌలు రైతులు బావులు తవ్వుకుంటున్నారు. పొలంలో పొక్లెయిన్లతో బావులు తవ్వుతున్న దృశ్యాలు గుంటూరు, జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి కనిపిస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు గతంలో ఉద్యాన శాఖ నీటికుంటలను తవ్వుకునేందుకు రైతులకు రాయితీలు అందించింది. నీరు ఆవిరి కాకుండా ఉండేందుకు పట్టాలను సరఫరా చేసింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తరుణంలో రాయితీలు అందజేయాలని రైతులు కోరుతున్నారు.

**బావులు తవ్వేందుకు.రూ.లక్ష ఖర్చు పెట్టాం**

కాలువలకు నీరు రాకపోవడంతో పంటను రక్షించుకోవడానికి నేలబావి తవ్వుకున్నాం. 30 అడుగుల లోతు తవ్వితే ఊట వచ్చింది. రోజుకు 7 నుంచి 8 గంటలు ఆయిల్ ఇంజిను పెట్టి విటిని తవ్వుకోవడానికి వీలుగా ఊట వస్తోంది. రోజుకు రెండెకరాల మిర్చి పంట తడుపుకోగలుగుతున్నాం. ఏడేళ్ల కిందట ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది సాగర్ కాలువల కింద నీరు ఆలస్యంగానైనా వస్తుందనే ఉద్దేశంతో పంటలు సాగు చేశాం. ఇప్పుడు కాల్వలకు నీరు రాకపోతే బావులు తవ్వుకుని పంట కాపాడుకుంటున్నాం. ఇప్పటికే మిర్చికి ఎకరాకు రూ.70వేలకు పైగా పెట్టుబడి పెట్టాం. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే బావులు తవ్వుకుంటున్నాం అంటూ ప్రత్తిపాడు రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

# మోడీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాయ మాటలు నమ్మి మాదిగ సోదరులు మోసపోవద్దనీ కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి తరలపాటి జాని సోమవారం దాచేపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.తన మాటల గారడితో గత పది సంవత్సరాలుగా 142 కోట్ల మంది భారతీయులను మోడీ మోసం చేస్తున్నారన్నారు. మోడీది దృతరాష్ట్ర కౌగిలి మందకృష్ణ అన్న ధృతరాష్ట్ర కౌగిలిలో నలిగి మోసపోవద్దు. మాదిగల హక్కులను కాలరాయవద్దు.. బిజెపి జాతీయ మాజీ అధ్యక్షుడు మాదిగ జాతి ముద్దుబిడ్డ బంగారు లక్ష్మన్ ను అవమానకరంగా పదవిని తీసివేసి, బంగారు లక్ష్మణ్ ను అన్యాయంగా జైలు పాలు చేసి తన చావుకు కారణమయ్యారున్నారు. బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కారం చేయమని ప్రధాని మోడీకి సభాముఖంగా కృష్ణన్న విన్నవిస్తే సమస్యను పరిష్కరించవలసిన ప్రధాని మోడీ ఉద్యమంలో భాగస్వామ్ అవుతానని మాట్లాడటం మోడీ కపట తత్వానికి నిదర్శన దర్శనం అన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో లబ్ధి పొందేందుకే మోడీ మాయ నాటకం అన్నారు. దళితులకు అన్ని రంగాల్లో అభివృద్ధి కి తోడ్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, దామోదర



సంజీవయ్య, కె.ఆర్ నారాయణ బాబు జగజీవన్ రామ్ లాంటి దళిత నేతలకు రాజకీయంగా అగ్రస్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రైవేటకరణ పేరుతో రిజర్వేషన్లు లేకుండా చేసేటోడు కులగణ చేయనోడు ఎస్సీ వర్గీకరణ చేస్తాడా దీన్ని మాదిగ సోదరులు ఆలోచించా అన్నారు. మోడీ మాయ నీ బిజెపి పార్టీని నమ్మవద్దని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరినీ ప్రేమతో అక్కున చేర్చుకునే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కలలపాటి జానీ అన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ మాటున.. జీవితాలు బలి..!!

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అనేక మంది క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలను, కుటుంబాలని కోల్పోయారు. మరి కొందరు ఆస్తులను కోల్పోయే రోడ్డున పడ్డారు. ముఖ్యంగా పల్నాడు జిల్లా పరిధిలోని నరసరావు పేట, వినుకొండ, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచర్ల, తదితర నియోజకవర్గాలలోనే రాకుండా అనేక గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రికెట్ బెట్టింగ్ అధికంగా సాగుతున్నట్లు ఆరోపణలు వెలుగుతున్నాయి. బెట్టింగ్ల విషయమై పోలీసులు దృష్టికి వచ్చిన పోలీసుల దృష్టికి వచ్చిన నేపథ్యంలో వారు ఎంత నిఘా పెట్టనా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 20 రోజుల నుంచి ఆసియా వరల్డ్ క్రికెట్ కప్ ప్రారంభం అయ్యింది.క్రికెట్ బెట్టింగ్ వేసే వారు ఆసియా కప్ అయ్యి పోయే వరకు నిత్యం బెట్టింగ్లకు పాల్పడుతూ ఉంటారు.ఒక రోజుకు లక్షల నుండి కోట్ల రూపాయల వరకు ఒక్క పల్నాడు జిల్లాలోనే జరుగుతున్న నేపథ్యంలో ఇక ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎంత జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఒక పక్క చంద్ర బాబు అరెస్ట్,మరో పక్క వినాయక చవితి, దసరా, దీపావళి పనిలో పోలీస్ శాఖ బిజీగా ఉంటుంది. ఇదే అదునుగా చేసుకొని క్రికెట్ బెట్టింగ్ వేసే బెట్టింగ్ రాయుళ్లు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. గతం లో అంతర్జాతీయ క్రికెట్ ప్రారంభం అవుతుంది అంటే పోలీస్ శాఖ క్రికెట్ బెట్టింగ్ వేసే వారికి, అడించే వారికి ,గతం లో బెట్టింగ్ వేసే వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని కౌన్సిలింగ్ చేసేవారు. అంతేకా కుండా క్రికెట్ ముగిసే వరకు బెట్టింగ్ రాయుళ్లని స్టేషన్ లోనే ఉంచే వారు. అలా చేయడం వల్ల చాలా వరకు బెట్టింగ్ వేసే వారి సంఖ్య తగ్గిపోయింది. ప్రస్తుతం కొందరు బెట్టింగ్ రాయుళు హై టెక్ బెట్టింగ్ చేస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా పెద్ద పెద్ద లాడ్జ్ లను ,ప్రైవేట్ ఇళ్లను అద్దెకు తీసుకొని క్రికెట్ బెట్టింగ్ చేస్తున్నారు. ఒక బాల్ వల్ల ఒక వికెట్ పడుతుందో లేదో తెలియదు కానీ ఒక మ్యాచ్ లో వేసే బెట్టింగ్ వల్ల మాత్రం కొందరి జీవితాలు నాశనం అవుతున్నాయి. పల్నాడు జిల్లా పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్ లో నిత్యం క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ జరుగుతుంది అని విశ్వసనీయ సమచారం. సదరు బార్ షాప్స్ నిర్వహకులు కూడ మద్యం అమ్మకం తో పాటు అంతర్గతంగా బెట్టింగ్ కూడా చేస్తున్నారన్న ఆరోపణలు విలువెత్తుతున్నాయి. దాని కోసమే నిత్యం అక్కడ కొందరు క్రికెట్ బెట్టింగ్ వేసే వారు ఉంటారు. అంతేకాకుండా లాడ్జిలను కూడా వేదిక చేసుకుంటున్నారు.గతం లో పోలీసులకు కళ్ళు కప్పి ఊరి పొలమేరల్లో,లేదా వేరే ప్రాంతానికి వెళ్లి బెట్టింగ్ చేసే వారు.కానీ ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరగటం తో హై టెక్ బెట్టింగ్ కు కొందరు పాల్పడుతున్నారు. దీని వల్ల ఎవరు బెట్టింగ్ చేస్తున్నారు ..ఎక్కడ నుండి చేస్తున్నారు అనేది అర్థం కాని పరిస్థితి గా ఉంది. ఈ క్రికెట్ బెట్టింగ్ వల్ల అర్ధ రాత్రికి కోట్లు సంపాదించిన వాళ్ళు ఉన్నారు. అదే ఒక పుటలో కోట్లు పోగొట్టుకున్న వాళ్ళు ఉన్నారు. ఏది ఏమైనా సదరు క్రికెట్ బెట్టింగ్ భూతం వల్ల అనేక కుటుంబాలు మాత్రం పతనం అయ్యాయి అనేది మాత్రం వాస్తవం.ఇప్పటికైనా అధికారులు స్పందించి బెట్టింగ్ మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యోగులు పారదర్శకంగా పని చేయండి: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మద్యం షాపుల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు,సేల్స్ మెన్లు పారదర్శకంగా పనిచేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. ప్రభుత్వం మద్య దళారులు లేకుండా ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తుండగా ప్రభుత్వం ఇచ్చిన ఎమ్మార్పీ ధరలకే మద్యం అందించాలని, అలాగే నిర్ణీత సమయం ప్రకారం పనిచేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గారు అన్నారు. మద్యం అధిక రేట్లు కు అమ్మినా, ప్రభుత్వం పంపిన బ్రాండ్ తప్ప వేరే అమ్మినా, బెల్ట్ షాపులను ప్రోత్సహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ ధికారులు, సిబ్బంది, అమరావతి, పెదకూరపాడు మండల సేల్స్ మెన్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ ద్వారా విద్యార్థికి లాప్టాప్ అందజేత



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని అమరావతి లోని పట్నం మాలపల్లికి చెందిన మండల నాయకులు గుడిసె సుందర్ రావు మనవడు ఇంజనీరు సెకండ్ ఇయర్ చదువుకుంటున్న గుడిసె శ్రీకాంత్ విద్యార్థికి మాగులూరి ఫౌండేషన్ హుస్సేనగరం వాస్తవ్యులు మాగులూరి భాను ప్రకాష్ సౌజన్యంతో లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా మాగులూరు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అవకాశం ఉన్నంత వరకు ఇలాంటి పేద విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు ఎన్నో చేయాలని భగవంతుడిని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ ప్రముఖ లాయర్ హరిబాబు మాగులూరి కృష్ణారావు కిరణ్ మరియు అమరావతి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొర్రా కృషికి అధిష్టానం ఆశీస్సులు



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: నియోజకవర్గ జనసేన నాయకుడిగా బొర్రా వెంకట అప్పారావును జనసేన పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి జిల్లాలోని పలు నియజకవర్గాల నాయకులను ఎంపిక చేసి పత్రికా ముఖంగా ప్రకటన ఇచ్చింది.సత్తెనపల్లి నుండి బొర్రా అప్పారావును నియమించటం పట్ల ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బొర్రా కృషికి తగిన గుర్తింపు,గౌరవం దక్కిందని సంతోషం వెళ్ళబుచ్చారు.రేపటి నుండి తెలుగుదేశంతో నియోజకవర్గ స్థాయి సమావేశాల సమన్వయ కమిటీ బాధ్యులుగా బొర్రా వ్యవహరిస్తారని తెలుస్తోంది.ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన నాయకులుగా బాధ్యత తీసుకుంటారని, నియోజకవర్గ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని నాయకులు చెప్తున్నారు.ఈ నెల 17 నుండి నియోజక వర్గాల్లో ఇంటింటికి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

### పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిశల ప్రాజెక్టు

# జగన్మోహన్ రెడ్డితో సాకారం



### సీఎం సభ, హెలిప్యాడ్ ను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తో కలిసి పరిశీలించిన మంత్రి అంబటి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికపూడిసెల ప్రాజెక్టు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సకారం కానుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయనున్న నేపథ్యంలో సోమవారం మంత్రి అంబటి రాంబాబు, ఎం.పి. శ్రీక్రిష్ణదేవరాయులు, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణా రెడ్డిలతో కలిసి హెలిపాడ్, సభాస్థలిని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఇంత అధునాతన టెక్నాలజీ తో వరికపూడిసెల ఏర్పాటు చేసి , ఫస్ట్ పేజ్ క్రింద రూ. 340 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభానికి ముఖ్యమంత్రి ఈ నెల 15న శంఖుస్థాపన చేయనున్నట్లు వివరించారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నాగార్జునసాగర్ నిర్మాణం సమయంలో ఆలోచన చేసిన పథకమన్నారు. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంత గ్రామాలకు సాగు, త్రాగు నీరు అందించేందుకు నిపుణులు సూచించిన పథకమే పరికపూడిసేల ప్రాజెక్ట్ అని వివరించారు. అనేక కారణాల వలన ఈ పథకానికి పలు మార్లు శంఖుస్థాపన జరిగినా పనులు ప్రారంభం కాలేదన్నారు. గతంలో జరిగిన శంఖు స్థావనలకు ఇప్పుడు జరిగే శంఖు స్థాపన లకు ఎంతో వ్యత్యాసం ఉంద న్నారు. గత ప్రభుత్వాలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు శంఖుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్ట్ కు అవసరమైన అటవీశాఖ అనుమతులను సాధించి శంఖుస్థాపన చేయటం జరుగుతుందన్నారు. ఈ పథకం పైపు లైను నిర్మాణం చాలా దూరం అటవీ ప్రాంతమైన అభయరణ్యంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. టైగర్ రిజర్వ్ ఫారెస్టు అయిన ఈ అభయారణ్యంలో పనులు చేసేందుకు అనుమతులు సాధిం చటం అంత చిన్న విషయం కాదన్నారు. దాని కోసం కొంత భూమిని అటవీశాఖకు అప్పగించి ఈ అనుమతులు పొందటం జరిగిందన్నారు. రెండు దశలలో ఈ పథకాన్ని పూర్తి చేయాలని అంచానాలు వేయటం జరిగిందన్నారు. తొలి దశలో రూ.340 కోట్లతో 25వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు పూర్తి చేయాలని, రెండవ దశలో లక్ష ఎకరాలకు రూ 3,400 కోట్లతో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ పథకం పూర్తిగా పైపు లైను ద్వారానే నీటి సరఫరా జరుగుతుందన్నారు. పొలాలకు సమీపం గా వచ్చిన పైపు లైన్లు ద్వారానే రైతులకు నీరు అందుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కోండారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ ఎక్సైజ్, భూగర్భ జలాల సర్వే ప్రారంభం



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలం పశువేముల గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో వాటర్ సెక్యూరిటీ బడ్జెట్ ఎక్ససైజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలో పశువేముల, బ్రహ్మానంద పురం తండా, రాయవరం అలాగే తుమ్మెపల్లి గ్రామాలలో ఈ కార్యక్రమం చేస్తునట్లు తెలిపారు. ఈ గ్రామాలల్లో మొత్తం ఎంతమంది జనాభా వున్నారు, మొత్తం పెంపుడు జంతువులు ఉన్నాయో, గ్రామంలోని పొలాలకు సాగు నీరు వీటి అన్నింటికి ఎన్ని లక్షల నీరు అవసరం ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవటం జరుగుతుంది. గ్రామానికి బోర్లు బావులు కాలువలు వర్షం ద్వారా ఎన్ని లక్షల లక్షల లీటర్ల నీరు అందుబాటులో ఉన్నాయో తెలుస్తాయన్నారు.నీరు వినియోగం కంటే తక్కువ నీరు అందుబాటులో ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీరు వినియోగం కంటే ఎక్కువ ఉంటే వాటిని సంరక్షణ చేసే పద్ధతులు ఈ కార్యక్రమం ద్వారా చెపడతారు అని తెలిపారు. అలాగే గ్రామం లోని అన్ని బోర్లు బావులల్లో రాతి పొరలు, భూగర్భ జల మట్టాల అధ్యయనం మార్చ్ నెలాకరు వరకు జరుగుతుంది అని గ్రామ ప్రజలు అందరూ సహకరించగలరు అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సి ఎఫ్ రవి వర్మ, గ్రమ సర్పంచ్ దేవదానం,ఆక్విఫర్ మాపింగ్ వాలంటీర్లు కర్రా విజేత, రోజరాణి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినతి పత్రం ఇచ్చి ఏడాది అయినా స్మశాన వాటిక స్థలం జాడలేదు

- మురుగునీరు కాలువ పరిస్థితి
- అదే, డ్రైనేజీ నీరు, మురుగు నీరు రోడ్డు మీద జలపాతంగా తలపిస్తున్నాయి
- నామమాత్రంగా పనులు, గ్రామవాసి పండ్ల మంగయ్య ఆవేదన





విజయపురిసౌత్, మేజర్ న్యూస్: మాచర్ల మండలం పశు వేముల గ్రామంలో స్మశాన వాటిక కు స్థలాన్ని కేటాయించమని గత రెండు సంవత్సరాలుగా గ్రామ సెక్రటరీ, వీఆర్వో దృష్టికి తీసుకెళ్లి అర్జీలు ఇచ్చామని అలాగే డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోని పరిస్థితి ప్రజా ప్రతినిధులు పలుమార్లు అధికారు లకు చెప్పిన స్మశాన వాటిక స్థలం జాడ లేదు. గ్రామంలో ఎవరైనా చనిపోతే చాలా ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్య ఎప్పుడు తీరుతుందో అని ఆవేదన చెందుతున్నారు. అలాగే మురుగునీరు సమస్య గ్రామంలో అధికంగా ఉందని కాలువలలో పూడికలు చేరుకొని గృహాలలో వాడిన నీరు, డ్రైనేజీ నీరు రోడ్డు మీదకు వచ్చి జలపాతాన్ని తలపిస్తున్నాయని, రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతుందని, మురుగునీరు నిల్వ వలన దోమలు, సూక్ష్మజీవులు చేరుకొని అనేక వ్యాధులు బారిన పడుతున్నారు. ఒక గ్రామానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, స్మశాన వాటిక అలాగే మురుగు కాలువ సమస్యలు కూడా తీర్చలేక పోతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామ మౌలిక అభివృద్ధి అంటే ఇదేనా అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాజధాని గ్రామాలలో సిపిఎం జీప్ జాతా ద్వారా విస్తృత ప్రచారం

**అమరావతి నే రాజధానిగా కొనసాగిస్తామంటూ రాష్ట్రబి ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలి**

**రాజధానిలో రైతులకు, అసైన్ రైతులకు పెండింగ్ ఉన్న వార్షిక కౌలునువెంటనే చెల్లించాలి**

**రాజధాని పేదలకు ఇస్తున్న సామాజిక పెన్షన్ 5వేలకు పెంచాలి**



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు, రాజధానికి నిధులు ఇవ్వకుండా తీరని ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలని సిపిఎం నాయకులు భాస్కరయ్య ఎం రవి కోరారు సోమవారం రాజధాని గ్రామాల్లో ప్రజా జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు. 400 రూపాయలకే గ్యాస్, 60 రూపాయలకే లీటర్ పెట్రోల్, డీజిల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కరెం టు యూనిట్‌ను రూపాయికి ఇవ్వాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,ఇసుకను ఉచి తంగా సరఫరా చేయాలని వారు కోరారు. అసం ఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, వారికి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, కాంటాక్ట్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారురాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో ప్రజారక్షణ బేరి జరుగుతుందని ఈ సందర్భంగా నవంబర్ 15 న విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్డునుండి జరిగే మహా ప్రదర్శన, అజిత్ సింగ్ నగర్ లోని ఎంబి స్టేడియం వద్ద జరిగే బహిరంగ సభలో రాజధాని ప్రాంతం నుండి రైతులు, కూలీలు, కార్మికులు ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు వల్లభాపురం వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు గైరబోయిన నాగేశ్వరరావు కట్టె పోగు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య కాంతుల నడుమ దీపావళి



పెదకాకాని మేజర్ న్యూస్ : చీకట్లు పారదూలి వెలుగులు నింపే ముచ్చటైన మూడు రోజుల పండుగ దీపావళిని మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు దీపావళి సందర్భంగా ఇళ్లల్లో వ్యాపార కేంద్రాలలో భక్తిశ్రద్ధలతో ప్రజలు లక్ష్మీ పూజ నిర్వహించారు దీపావళి సందర్భంగా పెదకాకాని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరుపుకున్నారు ఈ పర్వదినం సౌభాగ్యానికి సౌశీల్యానికి సౌజన్యానికి ప్రత్యేకగా ప్రజలు భావిస్తారు దీపం పరబ్రహ్మ స్వరూపమని వేదాల్లో వర్ణించబడింది మనోవికాశానికి ఆనందానికి సద్గుణ సంపత్తికి నిదర్శనంగా ఈ పండుగను జరుపుకున్నారు గృహాలను వివిధ రకాల పూలతో అలంకరించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు టపాసుల ధరలు గత ఏడాది కంటే భారీగా పెరిగినప్పటికీ వాతావరణంలో మార్పుల వలన చిరుజల్లులు పడినప్పటికీ వ్యాపారస్తులు వెనకాడకుండా మండలంలోని పలు గ్రామాలలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారు ప్రజలు చిన్నపిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి దుకాణాల్లో మందు గుండు సామాగ్రి కొనుగోలు చేసి నివాసాల ముందు ప్రమిదలు ఏర్పాటు చేసుకొని టపాసులు కాలుస్తూ సకుటుంబ సమేతంగా పండగను సంతోషంగా జరుపుకున్నారు మండల కేంద్రమైన పెద్దకాకాని సెంటర్లో ప్రధాన రహదారిపై పండగ సందర్భంగా ప్రజల రద్దీ కనిపించింది.

# తాడేపల్లిలో అంబేద్కర్ కు అవమానం..!



తాడేపల్లి మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘోర అవమానం జరిగింది. ఆ మహనీయుడి విగ్రహాన్ని చెత్తకుప్పలో పడేయడమే అవమానకరం.అంతేకాకుండా విగ్ర హంపై లోదుస్తులు వేసి మరింత దారుణంగా వ్యవహరించారు. ఈ ఘటనపై దళిత సంఘాలే కాదు అంబేద్కర్ ను అభిమానించే ప్రతిఒక్కరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడేపల్లి అంజిరెడ్డి కాలనీ సమీ పంలోని చెత్తలో అంబేద్కర్ విగ్రహం కొద్దిరోజులు పడివుంది. గుర్తుతెలియని వ్యక్తులెవరో ఈ విగ్రహా న్ని ఇక్కడ పడేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల పదవులు పొం దిన నాయకులు, రిజర్వేషన్ల పుణ్యాన ఉద్యోగాలు పొందినవారికి ఈ విషయం తెలిసినా పట్టించుకో లేదు. దీంతో గౌరవప్రదంగా వుండాల్సిన ఆ మహ నీయుడు విగ్రహం అక్కడే వుండిపోయింది.ఇలా చెత్తకుప్పల మధ్య అంబేద్కర్ విగ్రహం పడివుండ టమే దారుణమంటే తాజాగా మరింత అవమా నకర ఘటన చోటుచేసుంది. గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహంపై లోదుస్తులు వేసి అవమానించారు. ఇది గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అంబే ద్కర్‌కు జరిగిన ఈ అవమానానికి సంబంధించిన ఫోటోలు బయటకు వచ్చాయి. దీంతో దళిత సం ఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం పోలీస్ అధికారులు టీడీపీ, వైసీపీ, అంబేద్కర్ జై భీమ్ నాయకులు స్పందించి అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడినుండి తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పెట్టారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంజిరెడ్డి కాలనీ సమీపంలో పడవేయటం భాదకరం అని దళిత, అంబేద్కర్ సంఘాల నాయ కులు ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాన్ని మున్సిపల్ కార్యాలయం ఎదు టకు చేర్చిన వారిలో టీడీపీ నాయకులు దొప్పల పూడి జ్యోతి బాసు,బెజ్జం రామ కృష్ణ, వైసీపీ నాయకులు ముది గొండ ప్రకాష్, అమృత రావు, అంబేద్కర్ జై భీమ్ నాయకులు బి అనిల్, మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు ఉన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీద్దాం - ఎం శివాజీ



పెదకాకాని మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాన్ని మోపి కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి ఆదాని అంబానీ లాంటి వారికి మేలు కలిగిస్తున్నారని ప్రభుత్వ సంస్థల్ని నీరుగారిచే విధంగా ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తున్నారని పెదకాకాని మండల సిపిఎం మండల కార్యదర్శి నన్నపనిన శివాజీ పేర్కొన్నారు పెదకాకాని మండలం నంబూరు సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మరియు ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు ఎన్ శివాజీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఈనెల 15వ తేదీన విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభలో సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాంఏ చూరి పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు డి రమాదేవి బాబురావు తదితరులు మాట్లాడుతారని ఈ సభలో కార్మికులు కర్షకులు ఉద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఇప్పటికే రాష్ట్రంలో కరెంటు బిల్లులు విపరీతంగా పెరిగాయని ఇప్పటికే పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకి 6000 రూపాయలు ఇస్తే వారు ఎలా బతకాలని మాస్కులు సబ్బులు నూనె గుర్తింపు కార్డులు యూనిఫామ్ ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం ఇవ్వాలనిఈ బహిరంగ సభలో సిపిఎం పార్టీ ప్రణాళిక ప్రజల ముందు ఉంచుతుందని యూనిట్ కరెంటు ఒక రూపాయికే లీటర్ పెట్రోల్ డీజిల్ 60 రూపాయలకే ఇవ్వాలని మోటార వాహనాల చట్టం జీవో నెంబర్ 21 రద్దు రావణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించుట గ్రీన్ టాక్స్ రద్దు చేయుట ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు నిర్మించి ఇవ్వటం కార్మిక చట్టాలు అమలు చేయడం నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించడం లాంటి ప్రణాళిక సిపిఎం 15వ తేదీన ప్రజల ముందు ఉంచుతుందని ఈ బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో దీవి నరసింహారావు కే సుబ్బారావు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి ట్యాంక్ బండ్ పై అబ్రహాం విగ్రహ ఏర్పాటు చేయాలి : సినీ నటులు రమణ



తెనాలిరూరల్, మేజర్ న్యూస్ : తెనాలి ట్యాంక్ బండ్ పై మధురకవి నూతక్కి అబ్రహాం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సినీ నటులు గోపరాజు రమణ పేర్కొన్నారు.రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సాహితీ రంగం ద్వారా గ్రామానికి జాతీయ స్థాయిలో పేరు తెచ్చారన్నారు.కవికుల భూషణ,కవి కోకిల,అభినవ జాషువా,కావ్య కళానిధి,రాష్ట్రపతి అవార్డు,అంబేద్కర్ జాతీయ అవార్డులు ఎన్నో ఆయనకు సొంతమన్నారు. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువాకి ప్రియ శిష్యులుగా కొనసాగడం సంతోషమన్నారు. అటువంటి మహానుభావులను నేటి తరం వారు గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు బాష ద్వారా ఎంతో సేవ చేసి కొలకలూరి గ్రామానికే కాకుండా తెనాలికి ఎంతో పేరు తెచ్చిన అబ్రహాం విగ్రహాన్ని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రతిష్టాత్మకంగా తలపెడుతున్న తెనాలి ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన రాసిన నాటకాలు సమాజ ప్రయోజనానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. అలాంటి గొప్ప కవి అబ్రహామని అన్నారు.

# ఇదొక మహత్తర కార్యక్రమం



**– గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్**

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించిన “మీ జన్మదినం – కావాలి సంతోషమయం” అన్న కార్యక్రమం అత్యంత మహత్తరమైనదని గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి అభయశ్రీ రత్నప్ర సాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాగం గా సోమవారం బృందా వన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో 52వ డివిజన్ పిచికలగుంట ప్రాంతానికి చెందిన వైసీపీ కార్యకర్త తాడిశెట్టి మల్లికార్జున్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ముఖ్య అతిథులుగా హాజరై మల్లికార్జున్‌కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రబ్బాని, రెడ్డి కోటేశ్వరరావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, రేజేటి నవీన్, శివకుమార్, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు అండగా నిలిచిన దాతలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గత దశాబ్ద కాలంగా గుంటూరు నగరంలో గోరంట్ల వద్ద ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమ అభివృద్ధికి దాతృత్వం గల దాతలు ముందుకు రావడాన్ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అభినందించారు. 5 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసుగల మానసిక వికలాంగులు దాదాపు 70 మంది ని అభ్యున్నతి పథంలో నడిపించడానికి కృషి జరుగుతుందని ఈ ఆశ్రమంలో నీటి సమస్యను గుర్తించి కొత్తగా బోర్వెల్ వేయించడం జరిగిందని ఈ కర్తవ్య నిర్వహణకు తోడ్పడిన రేమండ్స్ అధినేత అరుణ్ కుమార్, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య మరియు ప్రముఖ వ్యాపారవేత్త కుర్నాల వెంకట హరి సతీష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 2000చదరపుగజాల విస్తీర్ణంలో ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమానికి నాలుగు వైపులా ప్రహరీ గోడను నిర్మించ డానికి ముందుకు వచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త కుర్నాల వెంకట హరి సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం 70 మంది మానసిక వికలాంగులకు అన్నదానం చేసిన సేవా తత్పరుల దాతృత్వాన్ని కొనియాడారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఉన్న 70 మందికి నెల మొత్తం సరిపడ సరుకులు, బియ్యం అందించిన బొగ్గవరపు రమణ రావు దంపతులకు, బొగ్గవరపు బసవేశ్వరరావు దంపతులకు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినందనలు తెలిపారు. గుంటూరు నగరంలో దాతలు ముందుకు వచ్చి మానసిక వికలాంగుల ఆశ్రమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ పూర్వ కార్యదర్శి వై.రమణ బాబు, సేవా తత్పరులు సిహెచ్ రాంబ్రహ్మం, ఎన్.గోపాల్ రావు, పి.శ్రీనివాస్, జి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి



పెదకాకాని మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్ర రాష్ట్రంలో జైత్రయాత్రగా కొనసాగుతుందని ఈనెల 15న పొన్నూరు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో పొన్నూరులో జరగనున్న సామాజిక సాధికారత బస్సు యాత్రను నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు సమన్వయంతో జయప్రదం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా పార్టీ సభ్యురాలు రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో బడుగు బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేపట్టిన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి ఈ సామాజిక సాధికారిక బస్సుయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎంతోమంది మేధావులు సామాజిక విప్లవం కోసం ఎన్నో పోరాటాలు చేశారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాలను ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా బలోపేతం చేశారని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని దేశంలోనే సామాజిక న్యాయాన్ని అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు గత టిడిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు మైనార్టీ మంత్రి లేకుండా పాలన కొనసాగించి మైనార్టీ సోదరులను మోసం చేశారని ఈ ప్రభుత్వంలో ఏకంగా మైనార్టీ వర్గానికి చెందిన అంజాద్ భాషకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చి మైనార్టీ సోదరులను సముచితంగా జగన్మోహన్ రెడ్డి గౌరవించారని అన్నారు పొన్నూరులో ఈ నెల 15న జరిగే యాత్రలో యాత్రలో కర్నూలు కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ నెల్లూరు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి మోపిదేవి వెంకటరమణ మంత్రి జోగి రమేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొంటారని ఆమె తెలిపారు

# 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రజారక్షణ పేరుతో బస్సుయాత్ర నిర్వహించడం జరిగిందని ఈనెల 15వ తేదీన విజయవాడ నగరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సభ్యులు కోరారు. ఆదివారం దుగ్గిరాల మండలంలోని దుగ్గిరాల బోసు. బొమ్మసెంటర్ నుండి ప్రచార యాత్రను ప్రారంభించి మండలంలోని పలు గ్రామాల్లో యాత్రను నిర్వహించారు. లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గత నెల 31 నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు యాత్రలు ప్రజారక్షణ పేరుతో నిర్వహించడం జరిగిందన్నారు .మండలంలోని ఈమని ,చుక్కపల్లి వారి పాలెం పేరు గలపూడి ,చినపాలెం, పెదపాలెం, శృంగారపురం రేవేంద్రపాడు, తాడిపోయిన వారి పాలెం, తుమ్మపూడి చిలువూరు, కేఆర్ కొండూరు మంచికలపూడి గ్రామాల్లో ప్రచార యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు .తదనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ మని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని నల్లధనం బయటికి తీసుకొచ్చి ప్రతి కుటుంబం బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని నిత్యవసర సరుకుల ధరలుతగ్గిస్తామని వాగ్దానం చేసి ఆచరణలో ఏమి చేయకుండా ప్రజ లను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు వ్యతి రేకంగా నాలుగు నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని, కార్మికులకు వ్యతిరేకంగా కార్మిక చట్టాల ను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తెచ్చిందని అన్నారు .గ్యాస్ ధరలను 400 రూపాయల నుండి 1200 రూపాయలు వరకు పెంచారని పెట్రోలు 60 రూపాయల నుండి 111 రూపాయలకు పెంచారని, నిత్యవసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటయని అన్నారు. ప్రజా సంపదను అతి తక్కువ . గాకార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారని, ఎల్ఐసి, జిఐసి బ్యాంకులను విమానయానం. పోర్టులు పెట్టుబడిదారులకు అమ్మి వేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కి విభజన హామీ చట్టాలను అమలు చేయకుండా తీవ్రమైన హాని చేసిందని అన్నారు .ఆంధ్ర ప్రజలకు గుండెకాయ అయినటువంటి విశాఖ ఉక్కును పోస్కో కంపెనీకి కారు చౌకగా అమ్మి వేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్కు అన్యాయం చేస్తున్న బిజెపికి రాష్ట్రంలోని వైకాపా, టిడిపి జనసేన పార్టీలు మద్దతు తెలియజేయడం అన్యాయం అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను ఆస్తి పన్ను చెత్తను పెంచి ప్రజలపై పెను భారం వేసిందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈనెల 15వ తేదీన విజయవాడ నగరంలోని అజిత్ సింగ్ సెంటర్ ఎం. బి స్టేడియంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో రైతులు వ్యవసాయ కార్మికులు ఉద్యోగులు పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు,దుగ్గిరాల మండల సిపిఎం పార్టీ నాయకులు వై .స్టాలిన్. బ్రహ్మేశ్వరరావు, బి అమ్మిరెడ్డి, ఎన్ .యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి హేట్స్ జగన్ : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్:బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో 13వ డివిజన్ వడ్డెరగూడెం , పవర్ పేట, ఫకీర్ గూడెం ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో టిడిఐ, జనసేన నాయకులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఈరోజు బీసీలను, %జా%, మైనారిటీ లను అన్ని వర్గాలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని ముఖ్యంగా ప్రభుత్వ వెతిరేక విధానాలను ప్రశ్నించే వర్గాల పై దాడులు కేసులు పెట్టు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నాడని రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి లేదని విద్యుత్ ఛార్జీలను 8 సార్లు పెంచిన చెత్త సీఎం అని సామాన్యుడికి అందాల్సిన అన్ని వస్తువుల ధరలు ఈరోజు ఆకాశానికి అంటే అని దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్ రేటు ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువగా ఉందని కల్తీ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని రాష్ట్రంలో సరైన వైద్య సదుపాయాలు లేవని మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదని రాష్ట్రంలో ఎక్కడ ఒక్క రోడ్డు కూడా సరిగా లేవని ఆంధ్రుల కలల అమరావతిని నాశనం చేసిన జగన్ రెడ్డిని ఈరోజు ప్రజలు చూసి అసహ్యించుకుంటున్నారని మళ్ళీ రాష్ట్రం గాడిలో పడాలంటే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగం కావాలని ఈ సైకో సీఎంని రాష్ట్రం నుండి వెళ్లగొ ట్టాలని రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును ఉపయోగించు కొని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంత ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చల్లా ఆంజనేయ ప్రసాద్,బత్తుల లక్ష్మణ్ రావు, చిన్న బుజ్జి, ఖరీముల్లా, ఏడుకొండలు, బాజీ, మారం కిషోర్, గోల్డ్ రఫీ,బీరం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, సవరం రమేష్, రేవంత్, సాంబ, హరిబాబు, శ్రీను నాయక్, కొత్తూరు వెంకట్, రెహమునిస,యల్లావుల అశోక్, మల్లెంపూడి శ్రీనివాస్, అన్వర్, వెల్చురి కిరణ్, నరేంద్ర, అష్రోఫ్, జనసేన నాయకులు,పసుపులేటి నరేష్ కొలసాని శివ నాగేశ్వరావు, మంత్రి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# శివకేశవుల ప్రియ మాసం...కార్తీకం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: కృత్తిక నక్షత్రం పౌర్ణమితో కూడిన కారణంగా కార్తీక మాసం అన్న పేరు వచ్చింది.కృత్తిక అగ్ని నక్షత్రం,ఈ మాసంలో విష్ణువు దామోదరుడిగా, శివుడు కేదారేశ్వరునిగా భక్తుల పూజలు అందుకుంటారు.శివ కేశవ అభేదాన్ని పాటించకుండా శివాలయంలో దీపము వెలిగించటం ఎంత శ్రేష్టమో, విష్ణు ఆలయంలో కూడా దీపారాధనా విధి అంతే శ్రేష్టం.దీపాల కాంతితో,శివనామస్మరణతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి.కార్తీక మాసంలో ఉపవాస దీక్షలు,వ్రతాలతో విశేష ఫలితాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి.ఈ మాసంలో రుద్ర పఠనం, శివాభిషేకాలు,లలిత విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తే కోర్కెలు నెరవేరి,సకల శుభాలు కలుగుతాయని ప్రగాఢ విశ్వాసంతో ఆధ్యాత్మికత భావంతో భక్తులు పూజలు నిర్వహించడం అనాదిగా వస్తోంది.

- కార్తీక మాసంలో దీప ప్రజ్వలన ప్రాధాన్యత..బ్రహ్మశ్రీ గుండెపూడి కాశీ విశ్వనాథ శాస్త్రి... దీపం వెలిగించడం భారతీయ సనాతన ధర్మ సంప్రదాయమని అంతర్జాతీయ జ్యోతిష్య శాస్త్ర గౌరవ డాక్టరేట్ గ్రహీత బ్రహ్మశ్రీ గుండెపూడి కాశీ విశ్వనాథ శాస్త్రి "నేటి దిన పత్రిక సూర్య" ప్రతినిధికి ఆ విశేషాలను వివరించారు.దీపములో గణపతి (దూమకేతు అగ్ని స్వరూపంలో),సూర్యుడు (అగ్ని స్వరూపంలో),శివుడు (అగ్ని స్వరూపంలో మూడోవ కన్ను అరుణాచలంలో),విష్ణువు (సోమ సూర్య అగ్ని నాయనాయ నామంలో),అమ్మవారు (తామాగ్ని స్వరూపంలో),సుబ్రహ్మణ్యుడు(శివ వీర్య సక్తితోదీపారాధనగా) ఒక్క దీపంలో కొలువై ఉంటారని శాస్త్రాలలో తెలపబడిందన్నారు.దీపం వెలిగించడంలో జ్ఞానం ప్రోది చేసుకుని అజ్ఞానమనే చీకటిని తొలగించుకోవాలన్న గొప్ప విషయాన్ని ఋషులు మనకు తెలిపారన్నారు. అంతే కాకుండా కార్తీక మాసం బాగా చీకటి పెరిగే కాలం,ఈ సమయంలో ప్రకృతిలో హానికారక సూక్ష్మ క్రిముల పెరుగుతాయని అవి దీపపు ఉష్ణోగ్రతతో నియంత్రించబడి సకల జీవ రాశులకు ఆరోగ్యం చేకూరతుందని దీప ప్రజ్వలనంలో సామాజిక బాధ్యత కూడా దాగి ఉందని తెలిపారు.దీపారాధనతో సమస్త దేవతలను సంతృప్తి పరుస్తూ,ఈ కార్తీకంలో శివకేశవులను కొలిచి దేవదేవుల అనుగ్రహం పొందాలన్న ఆకాంక్షను వెలిబుచ్చారు.



# తెదేపా, జనసేన మానిఫెస్టో కమిటీ కి దళిత త్రిదళ పత్రం మానిఫెస్టో అందజేత

తుళ్లూరు మేజర్ న్యూస్ : సోమవారం మంగళగిరి లో జరిగిన తేదేపా, జనసేన ఉమ్మడి మానిఫెస్టో కమిటీ కి దళిత త్రిదళ పత్రం పేరిట దళిత మానిఫెస్టో ను అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోట య్య అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం, భద్రత అనే మూడు అంశాలపై మానిఫెస్టో లో చేర్పించి, ప్రాధాన్యత ఇవ్వాలని బాలకోటయ్య కమిటీ సభ్యులు టిడిపి నాయకులు యనమల రామకృ ష్ణుడు, జనసేన నాయకులు వరప్రసాద్ లకు అందజేశారు.

# వేలాది మంది భక్తుల ఆకలి తీర్చడం సంతోషంగా ఉంది

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకానిలో వేంచేసి ఉన్న హజరత్ బాజీ షాహిద్ ఔలియా దర్గాకు విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదానం చేయడం సంతోషంగా ఉందని జిల్లా వర్ఫ్ బోర్డ్ మెంబర్ సయ్యద్ సుభాని అన్నారు పొన్నూరు శాసనస భ్యులు కిలారి వెంకట రోశయ్య సౌజన్యంతో హజరత్ బాజీ సహిద్ ఔలియా దర్గాకు ప్రతి



అమావాస్యనాడు విచ్చేసే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు భక్తుల ఆకలి తీర్చడంలో ఆనందం ఉందని దర్గా ఈవో భాష తెలిపారు సోమవారం దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

# కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాల సందర్శనం పుణ్యప్రదం - ఉపన్యాసభారతి యం.వి. సత్యవతి



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణ అన్నమయ్య కళావేదికగా సోమవారం ఉపన్యాసభారతి యం.వి. సత్యవతి శ్రీశైలమహా త్మ్యంపై ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. యం.వి. సత్యవతి ప్రవచిస్తూ కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాల సందర్శనం,పుణ్యనదీ స్నానాలు, దేవాలయాలలో దీపారాధన ఎంతో భక్తి ప్రదదా యకమని తెలిపారు.ఈ సందర్భంగా ద్వాదశ జ్యోతి ర్లింగాలలో మనరాష్ట్రంలో వున్న శ్రీశైల మల్లికార్జున స్వామి విశిష్టతను,శ్రీశైల క్షేత్ర మహాత్యం,శ్రీశైల భ్రమరాంబ వైభవము, అష్టాదశ శక్తి పీఠాధిదేవత భ్రమరాంబిక మహాత్మ్యములను భగవత్ భక్తులకు వివరించారు.

# 15న సామాజిక సాధికార బస్సుయాత్ర ను విజయవంతం చేయాలి : కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 15వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పొన్నూరులో జరు గుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలి పారు. పొన్నూరులో ఈనెల 15వ తేదీన సాయం త్రం జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా కార్యక్రమం జరుగు స్థలము ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైసిపి నాయకులు తదితరులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లా డుతూ పొన్నూరులో నిర్వహించే సామాజిక సాధి కార బస్సు యాత్రలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సర్పంచు



లు ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, పొన్నూరు నియోజకవర్గ పరిశీల కులు అన్నా బత్తుని సదాశివ రావు, అంజి రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరికల కృష్ణమోహన్, జిల్లా పంచా యతీ రాజ్ మాదా రాధా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వ రరావు, రాష్ట్ర మైనారిటీ సభ్యులు షేక్ సైపుల్లా, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, పొన్నూరు మండలం పార్టీ అధ్య క్షులు రుద్రపాటి ఆదిశేషు, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్, రూరల్ జే సి ఎస్ కన్వీనర్ భవనం వంశీ రెడ్డి , పట్టణ జె సి ఎస్ కన్వీనర్ అమీర్నేని సాంబశివరావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి



తెనాలిక్రైమ్, మేజర్ న్యూస్ : రూరల్ మండలం నందివెలుగు లాకులవద్ద ఎదురెదురగా ద్విచక్రవా హనాలు ఢీకొని దున్నా రాజేష్ అనే వ్యక్తి మృతి చెందగా,బుల్లా రాజేష్ తీవ్రగా యాలతో ఆస్పత్రిలో చికిత్సపొం దుతున్నాడు. ఆదివారం సాయం త్రం 9 గంటల సమయంలో నందివెలు గు నండి కంచర్లపా లెంవైపు స్కూటీపై వెళ్తున్న దున్న రాజేష్ కంచర్లపాలెం నుండి నందివెలుగు వెళ్తూ ద్విచక్రవాహ నం ఢీ కొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు దున్నా రాజేష్ రేపల్లె వద్ద కూచినపూడి గ్రామానికి చెందినవాడని కొంత కాలంగా ఇక్కడ నివాసం ఉంటున్నాడని తాలూకా పోలీసులు తెలిపారు.దీనిపై తాలూకా ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కాలువలో పడి వ్యక్తి మృతి**

రూరల్ మండలం చావావారిపాలెం గ్రామానికి చెందిన నీల మోషే(55)కాలువలో పడి సోమవారం మృతిచెందారు. తాలూకా పోలీసులు తెలిపిన వివరాలప్రకారం పొలాలకు కొట్టే మందు ట్యాంక్ ఇవ్వడానికి వెళ్లి తిరిగి రాలేదు.ఉదయం 6 గంటలకు చావావారిపాలెంలోని శివాలయం ఎదురుగా ఉన్న కాలువలో పడి మృతి చెంది ఉన్నారు.ట్యాంక్ రైతులకు ఇచ్చి తిరిగి ఆరు గంటల సమయంలో సైకిల్ పై వస్తుండగా రాత్రి సమయం మించడంతో చీకట్లో కనపడక కాలువలో పడి మృతిచెందారు.

# భక్తులకు సులభంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి దర్శనం



పెదకాకాని మేజర్ న్యూస్ : నేటి నుండి కార్తీకమాస పర్వదినములు సందర్భ ముగా భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు దక్షిణ భారత శైవ క్షేత్రాలలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధికి కార్తీకమాసములో వేలాది మంది భక్తులు శ్రీ మల్లేశ్వరస్వామి వారి దర్శనమునకు విచ్చేయు ఆవకాశం ఉన్నం దున ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు కార్తీకమాసము పర్వదిన ముల్కైన పౌర్ణమి పర్వదినము రోజున కోటి దీపోత్సవ కార్యక్రమము నిర్వహిం చబడునని, కార్తీక పర్వదినములలో ప్రత్యేక పూల అలంకారము, ఆలయము నకు విద్యుత్ దీపాలంకరణ చేసినట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# కొప్పురావుకాలనీ లోఅల్లరి మూకలు హల్ చల్

## పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్దానికులు



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి కొప్పురావు కాలనీ లో ఆదివారం రాత్రి కొంతమంది యువకులు హల్ చల్ చేశారు. దీనిపై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం స్దానికులు ఫిర్యాదు చేశారు. కొంత మంది యువకులు 11 వ సచివాలయం దగ్గర రోడ్డుపై మద్యం తాగుతూ, స్దానికుల పట్ల అసభ్య పద జాలం తో విరుచుకుపడ్డారు. యువతులను, మహిళాలను వేధిస్తున్నారని పట్టణ సిఐ మల్లిఖార్జునరావు దృష్టికి స్దానికులు తీసుకువెళ్లారు. దీపావళి పండుగ రోజు కూడా టపాకాయలను ఉద్దేశపూర్వకం గా ఇళ్లల్లోకి, మహిళల పైకి విసిరారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనను ప్రశ్నించినవారిపై దాడికి పాల్పాడ్డారని బాధితులు తెలిపారు. స్పందించిన పట్టణ సిఐ కొప్పురావుకాలనీ చేరుకుని విచారణ చేపట్టారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవటంతో పాటు, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ మల్లిఖార్జునరావు తెలిపారు.

# పారేపల్లి ఆధ్వర్యంలో టపాసులు, స్వీట్లు పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా ప్రతి పేద కుటుం బంలో వెలుగులు నింపాలని పండుగలు పేదవారికి దూరం కాకూడదని ఆకాం క్షిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం వడ్డేశ్వరం రైల్వే గేటు వద్ద ఉన్న పేదలకు టపాసులు, స్వీట్లు పిండివంటలు పంపిణీ చేశారు. వారితో దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ యువజన అధ్యక్షులు అలా శివాజీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుంజయ్ పట్టణ సెక్రటరీ ఎనుముల నరసింహారావు నియోజకవర్గ అధ్యక్షురాలు మాదు నాగ దుర్గ పట్టణ అధ్యక్షురాలు గొడ్డెలగల జయలక్ష్మి పట్టణ జాయింట్ సెక్రటరీ చల్లా నాగలక్ష్మి గుంటూరు టౌన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన ఓర్వకల్లు గ్రామస్థులు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్ పాలన, పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న మంచి పనులతో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్సీపీలోకి వలసలు పెరి గాయి. అచ్చంపేట మండలం ఓర్వకల్లు గ్రామానికి చెందిన 11 కుటుం బాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని వీడి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమ క్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పాలనలో ప్రజలు గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి తేడా గమనిస్తున్నారన్నారు. కులం, మతం, పార్టీలు చూడ కుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు.అందుకే టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అందరూ కలసికట్టుగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో కోట పిచ్చయ్య, రాములమ్మల, బుజ్జి, సంతోషం, సులోమాన్, మరియమ్మ, చిలకా అంజయ్య, బంధర్ లక్ష్మీ, కోట చిన గంగయ్య, చిన్న గంగయ్య, కోట జోసెఫ్, కోట శానమ్మలతో పాటు వారి కుటుంబసభ్యులు ఉన్నారు.

# రైతు లోగిళ్ళలో దీపావళి కాంతులేవి జగన్ రెడ్డి

## బాబు ష్యూరిటీ సభలో ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: రైతు లోగిళ్లలో నాటి దీపావళి కాంతులేవీ జగన్ రెడ్డి అంటూ వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై తూర్పారబట్టారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రామచంద్రపురంలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా జగన్ ప్రభుత్వ తీరుపై ప్రత్తిపాటి చురకలు వేశారు. వందేళ్లలో ఎరగని కరవుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతల్లో నైరాశ్యం అలుముకున్నా… ఇంత వరకు కూడా కరవుపై సమీక్ష చేసే తీరిక లేదా అని ప్రశ్నిం చారు. 450కి పైగా మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు తాండవిస్తున్నాయని పేర్కొన్నారు. పూట గడిచే దిక్కులేక వేలాది కుటుంబాలు వలసబాట పడుతున్నా.. ఒక్కరైతునైనా ఆదుకున్న పాపాన పోయారా? ఇలాంటి దయనీయ స్థితిలో రైతు కుటుంబాల్లో పండగపూట కాస్త సంతోషం నింపడానికైనా చొరవ తీసుకోలేకపోయారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసారు. తెలుగు దేశం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక, రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఒకవైపు దిక్కుతోచక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కరవు నివేదికలు సిద్ధం చేయడంలో ఇంకా మీన మేషాలు లెక్కించడం ఈప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు పేరుకు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇలాంటి సంక్షోభ సమయంలో అన్నదాతల్ని పలకరించిన పాపాన పోవడం లేదన్నారు. మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజినీలకు కనీసం ఆత్మసాక్షి ఉంటే తక్షణం స్థానికంగా కరవుతో దెబ్బతిన్న రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్ని ఆదుకో వాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డివిరిచేలా వ్యవ హరిస్తోందని ప్రత్తిపాటి మండిపడ్డారు. నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు, ఇతర ఖర్చులు అమాంతం పెరిగిపోవడంపై జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నాటక కళాకారుల సంఘం సమావేశం

వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయ ఆవరణలో వినుకొండ డాన్స్ డైరెక్షన్ అసోసియేషన్ జాషువా కళానికేతన్ పరిషత్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని నాటక కళాకారుల సంఘం మీటింగు నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా బూడిద లక్ష్మయ్య సంతాప సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మీటింగ్ హాజరైన కళాకారులు గుర్తింపు కార్డుల కొరకు అందరి ఫోటోలు ఆధార్ కార్డులు సేకరించాలని ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని కళాకారులు అందరు పాల్గొని వారి వారి పాస్ ఫోటోలు ఆధార్ కార్డు అధ్యక్షుడైన నేలపట్ల హరిబాబు (ఆర్టిస్ట్) వారికి అందజేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఎన్ .హరిబాబు సెక్రటరీ



సాల్మన్ రాజు ఎం కోటేశ్వరరావు బి వెంకటరావు బి.వెంకటేష్ కే పిచ్చయ్య ఎం ఏసోబు ఏం కోటయ్య కే.నాగేశ్వరరావు పి ఎల్ కుమార్, స్కైలాబ్ ఐ.రామకోటయ్య దాచేపల్లి గోవింద డాన్స్ మాస్టర్స్ డైరెక్టర్స్ కళాకారులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యుల ఆందోళన



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లిలో పెన్షనర్స్ అసోసి యేషన్ సభ్యులు సోమవారం ఆందోళనకు దిగారు. తమ అసోసియేషన్ బిల్డింగ్లో అద్దెకుం టున్న ఆటోమొబైల్ సంస్థ వారు, మూడు సంవత్సరాలకు లీజుకు తీసుకొని ఖాళీ చేయడం లేదని వారు ఆరోపించారు. పలుమార్లు ఖాళీ చేయాలని విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. పెన్షన్ దారుల బిల్డింగ్ ను ఆటోమొబైల్ సంస్థ వారు, కబ్జా చేయాలని చూస్తురని అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. సంబంధిత ఆటోమొబైల్ షాపు యజమానిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బిల్డింగ్ని తమకు అప్పచెప్పకపోతే ఈనెల 15వ తారీఖున బిల్డింగ్ ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

# వైసిపి పాలనలో వ్యవస్థలు అన్ని సర్వ నాశనం:జీవి



బొల్లాపల్లి మేజర్‌న్యూస్: మండలం రేమిడిచర్ల, మన్నేపల్లి తండా , గంగుపల్లి తండా గ్రామలలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సందర్భంగా జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, నిర్వాకాలను ఒక్కొక్కటిగా ఆయన ఎండగట్టారు. ఇంటింటికి వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశిన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, గ్రామాల్లో ఏర్పాటుచేసిన ప్రజావేదిక, రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్ల అక్రమంగా మద్యం ఇసుక/మట్టి/ బియ్యం/ మాఫియాతో/ వందల కోట్లు ప్రజా ధనాన్ని దోచుకున్నారు.పేదలు ప్రశాంతంగా బ్రతకాలన్నా, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలన్నా, రైతులు సుభిక్షంగా ఉండా లంటే చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు అధికా రంలోకి రావాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన నీకు బుద్ది చెప్పడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఐటీ కంపెనీలు తీసుకువచ్చారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిది,తల్లికి వందనం ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత పథకంతో రైతుకు ఏటా రూ. 20వేల ఆర్థిక సాయం,యువగళంతో యువతకు 3000 నిరుద్యోగ భృతి,బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటికి కుళాయి అమలవుతాయని పేర్కొన్నారు. నాసిరకం మద్యంతో 35లక్షల మందిని రోగాలబారిన పడేలా చేశాడు. జనసేన, టిడిపి శ్రేణులు కలిసి పనిచేసి రాచక వైసిపి పాలనను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల నాయకులు పెమ్మసాని నాగే శ్వరావు, జరపాల గోవిందునాయక్, ఆళ్లమన్నయ్య, సక్రు నాయక్,అర్థలపూడి శ్రీనివాసరావు, దాసరి కోటేశ్వరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, బొరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎలిశెట్టి రంగయ్య, బొమ్మన బోయిన వెంకట కోటయ్య, ఉరిబిండి ఏడుకొండలు, తిరుమలపుడి మనేయ, వాగ్యానాయక్, నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేదీలోగా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

1. నరసరావుపేట 2. నరసరావుపేట కలెక్టరేట్
3. బెల్లంకొండ 4. మాచవరం 5. కారంపూడి రూరల్
6. ముప్పాళ్ళ 7. గురజాల రూరల్

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం, శశి కాంప్లెక్సు,
2వ అంతస్తు, సిరి డెంటల్ హాస్పటల్ వద్ద, నరసరావుపేట.
సెల్ : 9849996624, 9985646999

# వరికపూడిశలకు బడ్జెట్ కేటాయింపులు లేవు-టెండర్లు లేవు: బిజెపి నాయకులు



మాచర్ల, మేజర్‌న్యూస్: వరికపూడిశల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు లేకుండా, టెండర్లు పిలవకుండా పనులకు శంఖుస్థాపన చేయటం వైసిపి ప్రభుత్వానికి చెల్లుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బిజెపి నాయకులు విలేఖరులతో మాట్లాడారు. గుమ్మడి కోటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక సారి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరో సారి ఇప్పటికే శంఖుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. నేడు తాజా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 3వ సారి శంఖు స్థాపన, పనులు ప్రారంభం అంటున్నారని వివరిం చారు. అయితే వరికపూడిశెల ప్రాజెక్టుకు ఇంత వరకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా, టెండర్లు పిలవకుండా ఎలా పనులు ప్రారంభం చేస్తారని కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని నిలదీశారు. 10 నెలల క్రితం బుగ్గవాగు మంచినీటి పథకానికి ఇలాగే శంఖుస్థాపన చేశారని ఇంత వరకు పనులు చేపట్టలేదన్నారు. ఎన్నికలకు ముందర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే శంఖుస్థాపనకు విలువ లేద న్నారు. ఇలాంటి మాయ మాటలను ప్రజలు నమ్మరని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఆటవీశాఖ అనుమతులు ఆలస్యం అయి నట్లు గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, మేడం రమేష్ మాట్లాడుతూ వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారశైలికి బిజెపి తనదైన శైలిలో నిరసన తెలియ జేస్తుం దన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, నాయకులు శెట్టి హనుమంతరావు, విజయకుమార్, ఒర్సు క్రాంతి కుమార్, వెలిదండి శ్రీనివాసరావు, సిహెచ్ వెంక టేశ్వర్లు, డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మం స్వరూపం.. అన్నదాత సుఖీభవ



వినకొండ మేజర్‌న్యూస్: పట్టణం పాతశివాలయంలో దీక్ష ధరించినటువంటి స్వాములకు 5వరోజు విను కొండ పట్టణానికి చెందిన మేకరాజు రాజ గోపాలరావు వారి కుమారుడు కిషోర్ బాబు ధర్మపత్ని లిల్లిదేవి మనవాళ్ళు చైతన్య,సాయి హర్షిత్ ఆధ్వర్యంలో సద్దిని ఏర్పాటుచేశారు, కోదండ రామస్వామి దేవాలయంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు స్వయంగా సద్దిని వడ్డించారు. సద్దిని ఏర్పాటు చేసిన దాతలకు కమిటీ వారు చాలువ కప్పి ధన్యవాదాలు తెలియజేశారు. మేకరాజు రాజ గోపాలరావు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని ఈరోజు మాల ధరించిన స్వాములందరికీ ఈ సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## పవన్‌ను పరామర్శించిన జాన్ సైదా



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో అనా రోగ్యంతో బాధపడుతున్న వైస్సార్సీపీ నాయకులు తోట లక్ష్మీనారా యణ (చినకాపు) కుమారుడు పవన్ ను జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పరామర్శించారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా ఉన్నారు.

## మోడీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

### కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి తరలపాటి జాని



దాచేపల్లి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాయ మాటలు నమ్మి మాదిగ సోదరులు మోసపోవద్దని కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి తరలపాటి జాని సోమవారం దాచేపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తన మాటల గారడితో గత పది సంవత్సరాలుగా 142కోట్ల మంది భారతీయులను మోడీ మోసం చేస్తున్నారన్నారు. మోడీది దృతరాష్ట్ర కౌగిలి మందకృష్ణ అన్న ధృతరాష్ట్ర కౌగిలిలో నలిగి మోసపోవద్దు. మాదిగల హక్కులను కాలరాయవద్దు.. బిజెపి జాతీయ మాజీ అధ్యక్షుడు మాదిగ జాతి ముద్దుబిడ్డ బంగారు లక్ష్మణ్ ను అవమానకరంగా పదవిని తీసివేసి, బంగారు లక్ష్మణ్ ను అన్యాయంగా జైలు పాలు చేసి తన చావుకు కారణమయ్యారన్నారు. బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కారం చేయమని ప్రధాని మోడీకి సభాముఖంగా కృష్ణన్న విన్నవిస్తే సమస్యను పరిష్కరించవలసిన ప్రధాని మోడీ ఉద్యమంలో భాగస్వామ్ అవుతానని మాట్లాడటం మోడీ కపట తత్వానికి నిదర్శనం అన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో లబ్ధి పొందేందుకే మోడీ మాయ నాటకం అన్నారు. దళితులకు అన్ని రంగాల్లో అభివృద్ధి కి తోడ్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, దామోదర సంజీవయ్య, కె.ఆర్ నారాయణబాబు జగజీవన్ రామ్ లాంటి దళిత నేతలకు రాజకీయంగా అగ్రస్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. ప్రైవేట కరణ పేరుతో రిజర్వేషన్లు లేకుండా చేసేటోడు కులగణ చేయనోడు ఎస్సీ వర్గీకరణ చేస్తాడా దీన్ని మాదిగ సోదరులు ఆలోచించాలా అన్నారు. మోడీ మాయనీ బిజెపి పార్టీని నమ్మవద్దని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరినీ ప్రేమతో అక్కున చేర్చుకునే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కలలపాటి జానీ అన్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన కొత్తపల్లి వాసులు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్:పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ లో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. అచ్చం పేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు ఈ రోజు వైఎస్సార్సీపీలో చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నంబూరు శంకరరావు సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసరమొచ్చినా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో సానికొమ్ము కోటయ్య,గుమ్మడి రాములు, సానికొమ్ము, బ్రహ్మం, సానికొమ్ము అంజిరెడ్డి, గుమ్మడి బాబు, సానికొమ్ము. అంజయ్య, గుమ్మడి ప్రభాకర్ తదితరులున్నారు.

# విచ్చలవిడిగా దీపావళి టపాసులు అమ్మకాలు

-బిల్లులు ఇవ్వకుండా జనం సొమ్ము లూటీ చేస్తున్న యాపారులు
-నోటికి వచ్చిందే రేటు ఆపై దయ తలిసినట్లు రిబేటు
-అధికారుల పర్యవేక్షణ శూన్యం



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ నవంబర్ 13: దీపావళి పండుగ కొందరి మోహాల్లో చిరునవ్వులు కురిపిస్తే మరి కొందరి మొహలలో నైరాశ్యం తాండవించింది.సంతోషంగా పండుగను జరుపు కోవాలనుకున్న ప్రజలకు దీపావళి టపాసుల ధరలు బెంబేలెత్తించాయి. దీనికి కారణం అధికారుల అలసత్వమే అని ప్రజలు వాపోయారు. పిడుగురాళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూలులో దీపావళి టపాసుల దుకాణాలను ఏర్పాటు చేశారు. అయితే దుకాణాల వద్ద రక్షణ పరమైన చర్యలకు తిలోదకాలు ఇచ్చినట్లే కనపడుతుంది. శనివారం సాయంత్రం నుండే హై స్కూల్‌లో దీపావళి టపాసులు దుకాణాలను ఏర్పాటుచేశారు. ప్రమాదాలు జరగకుండా అగ్ని మాపక శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఉండగా నామమాత్రపు చర్యలతో సరిపెట్టుకుంది. సుమారు 10 షాపులు పైగా దీపావళి టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అక్కడ కనీసం ఫైర్ ఇంజన్ ను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. దుకాణాల వద్ద ప్రమాదాల నివారణకు ఒక్క చిన్న బకెట్‌లో ఇసుకను పోసి ఉంచారు. అలాగే కేవలం ఒక రమ్ములో నీటిని ఉంచి మమా అనిపించారు. అలాగే దీపావళి టపాసులను ఆదివారంతో పాటు సోమవారం కూడా విక్రయాలు జరిగాయి. సోమవారం టపాసుల దుకాణాల వద్ద రక్షణ చర్యలు చేపట్టలేదు. దీనికి తోడు దుకాణాల ప్రాంతాల వద్ద అగ్నిమాపక సిబ్బంది లేరు. ఇంతటి నిర్లక్ష్యపు వైఖరి వహించటంపై పలువురు విమర్శిస్తున్నారు.

**అధికారుల అలసత్వం, వ్యాపారుల ఇష్టారాజ్యం:-** అధికారులు అలసత్వాన్ని వ్యాపారులు సొమ్ము చేసుకునేందుకు యత్నించారు. వారి నోటికి వచ్చిందే రేటుగా దుకాణదారులు టపాసుల అమ్మకాలు జరిపారు. టపాసుల అమ్మకాలకు సంబంధించిన రేట్ల వివరాలను ప్రదర్శించవలసి ఉండగా దానిని తుంగలో తొక్కి ఇష్టా రీతిగా విక్రయాలు జరిపారు. టపాసులు కొనేందుకు వచ్చిన ప్రజలు రేట్లను అడిగితే ఇష్టా రీతిగా మాట్లాడుతూ కొనుగోలు దారుల మనోభావాలు దెబ్బతినేలా చేసినట్లు పలువురు తెలిపారు.

**గతంతో పోలిస్తే టపాసుల రేట్లు అధికం:-** దీపావళి టపాసుల ధరలు గతంతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.టపాసుల రేట్లు అధికంగా పెంచి అమ్మకాలు చేశారని ప్రజలు ఆరోపించారు. నలుగురు పిల్లలున్న వారు వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తే తప్ప సరిపోని పరిస్థితి వుంటుందన్నారు. ఈధరలతో కూలీ,నాలి చేసు కునే వారు పండుగ ఎలా జరుపుకుంటారు అని ప్రశ్నిస్తున్నారు. అధిక రేట్లతో టపాసులు కొనలేక పోతున్నామని, సంతోషంగా జరుపుకోవల్సిన పండుగ నైరాస్యంగా మారిందని వాపోయారు. దీపావళి టపాసుల విక్రయ కేంద్రాల వద్ద ఆయా శాఖలకు సంబంధించి అధికారులు పర్య వేక్షణ చేయవలసిఉంది. ప్రజలు నష్టపో కుండా చూడవలసిన బాధ్యత వారిపై ఉన్నది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు పెట్టి కొనుగోలు చేసింది కాక, వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కొనుగోలుదారులను అవమా నాలకు గురి చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అండగా నిలబడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంపై ప్రజలలో అధికారుల పట్ల అసంతృప్తి మవుతుంది. అలసత్వం వహించిన ఆయా ప్రభుత్వ శాఖలపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.